అమీర్‌పేట్‌లో రెచ్చిపోయిన పోకిరీలు

ఇద్దరు యువతుల్ని వేధించిన ముగ్గురు ఆకతాయిలు

కాపాడేందుకు యత్నించిన వారిని కత్తితో బెదిరించి దోపిడీ

వెంగళరావునగర్, మార్చి 23 : పోకిరీలు రెచ్చిపోయారు. ఇద్దరు యువతుల్ని ముగ్గురు ఆకతాయిలు నడిరోడ్డుపై వేధించ సాగారు. అటుగా వెళ్తున్న ఇద్దరు యువకులు బైక్‌ను ఆపి.. పోకిరీల బారి నుంచి కాపాడేందుకు యత్నించారు. అయితే ఆ పోకిరీలు మరింతగా రెచ్చిపోయి అడ్డుకున్న వారిపై సైతం దాడి చేసి దోచుకున్నారు. ఈ ఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అమీర్‌పేట మెట్రో స్టేషన్ వద్ద చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. కూకట్‌పల్లిలో నివాసం ఉండే ప్రైవేట్ ఉద్యోగి అనుమాల బలరామకృష్ణ(24), తన స్నేహితుడు డి.పీటర్‌సన్(23)తో కలిసి శనివారం తెల్లవారుజామున స్కూటీపై ఇంటికి బయల్దేరాడు. అమీర్‌పేట మెట్రోస్టేషన్ వద్దకు రాగానే అక్కడ రోడ్డు పక్కన ఆగి ఉన్న ఇద్దరు యువతుల్ని ముగ్గురు పోకిరీలు వేధిస్తున్నారు. ఓ యువతి చీరను లాగి వస్త్రాపహరణం చేసేందుకు పోకిరీ యత్నించాడు. అక్కడే ఉన్న మరో ఆకతాయి మరో యువతిని తాకుతూ పైశాచికానందం పొందుతున్నాడు. కాపాడమంటూ రోదిస్తున్న ఆ యువతుల్ని చూసి ఆ దారిన స్కూటీపై వెళ్తున్న బలరామకృష్ణ, పీటర్‌సన్ జాలిపడ్డారు. వెంటనే వారు ఆ ముగ్గురు ఆకతాయిల్ని అడ్డుకునేందుకు యత్నించారు. దీంతో కాపాడేందుకు వచ్చిన వారిపై ఓ ఆకతాయి కత్తితో దాడికి యత్నించి వారి స్కూటీ తాళాలు లాక్కొని డిక్కీ పర్సులో ఉన్న రూ.500, సెల్‌ఫోన్ లాక్కున్నారు. అంతటితో ఆగకుండా మరో రూ.800 ఫోన్ పే ద్వారా ట్రాన్స్‌ఫర్ చేయించుకుని అక్కడి నుంచి ముగ్గురు ఆకతాయిలు ఆటోలో ఉడాయించారు. దీంతో బాధితుడు బాలరామకృష్ణ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే ఆ యువతులు మాత్రం పోలీసులకు ఫిర్యాదు చేయలేదు.

మద్యం బాటిళ్లు, ఓమ్నీవ్యాన్‌తో నిందితుడు కిరణ్‌కుమార్

అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

రూ.2.5లక్షల విలువైన మద్యం, ఓమ్నీవ్యాన్ స్వాధీనం

సిటీబ్యూరో, మార్చి 23(నమస్తే తెలంగాణ): నిబంధనలకు విరుద్ధంగా హోలీ పండుగ రోజున మద్యం విక్రయించేందుకు పెద్దఎత్తున మద్యం కొనగోలు చేసి, తరలిస్తున్న ఓ వ్యక్తిని సెంట్రల్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.2.5లక్షల విలువైన మద్యంతో పాటు రవాణాకు వినియోగించిన ఓమ్ని వ్యాన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం... బషీర్‌బాగ్‌లోని పూల్‌బాగ్‌కు చెందిన నౌకత్ కిరణ్‌కుమార్(35) వృత్తిరీత్యా పండ్ల వ్యాపారి. అయితే సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో కిరణ్‌కుమార్ రానున్న హోలీ పండుగ రోజు మద్యం విక్రయాలు చేయాలని నిర్ణయించుకున్నాడు. హోలీ రోజు మద్యం దుకాణాలు మూసి ఉండటం వల్ల అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకోవాలనే ప్రణాళికలో భాగంగా శుక్రవారం రాత్రి లక్డీకాపూల్‌లోని మయూరి వైన్స్‌లో రూ.2.5లక్షల విలువ చేసే మద్యం బాటిళ్లను కొనుగోలు చేశాడు. ఆ మద్యం తన ఓమ్ని వ్యాన్‌లో ఇంటికి తరలిస్తుండగా సమాచారం అందుకున్న సెంట్రల్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇగ్బాల్ మినార్ క్రాస్‌రోడ్ వద్ద కిరణ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని, ఓమ్ని వ్యాన్‌లో ఉన్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అరెస్టు చేసి, తదుపరి విచారణ నిమిత్తం కేసును సైఫాబాద్ పోలీసులకు అప్పగించారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ ఎస్.రష్మీ పెరుమాళ్ ఆదేశాల మేరకు జరిగిన ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రామకృష్ణ, ఎస్ఐ సీహెచ్.నవీన్‌కుమార్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పెండ్లి పేరుతో మహిళకు రూ.70లక్షల టోకరా

నిందితుడిని అరెస్ట్ చేసిన సైబర్‌క్రైమ్ పోలీసులు

సిటీబ్యూరో, మార్చి 23 (నమస్తే తెలంగాణ): తెలుగు మ్యాట్రిమోని ద్వారా పరిచయమై, పెండ్లి చేసుకుంటానని నమ్మించి ఓ మహిళ వద్ద నుంచి రూ.70లక్షలు వసూలు చేసి మోసగించిన ఓ వ్యక్తిని సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. కృష్ణా జిల్లాకు చెందిన ద్రొనదుల రాజేశ్(40) వృత్తిరీత్యా ఆన్‌లైన్ ట్రేడర్. అమాయకులను మోసగించి, డబ్బులు సంపాదించాలనే దురాశతో రాజేశ్ తెలుగు మ్యాట్రిమోనితోపాటు పలు మ్యారేజ్ బ్యూరో సైట్‌లు, యాప్‌లలో తన ప్రొఫైల్‌ను రిజిస్టర్ చేయించుకున్నాడు. ఈ క్రమంలో నగరానికి చెందిన ఓ మహిళను పరిచయం చేసుకున్న నిందితుడు క్రమంగా ఆమెతో మాటలు కలిపి వాట్సాప్ ద్వారా చాట్ చేయడం, మాట్లాడటం మొదలుపెట్టాడు. తప్పుడు వివరాలతో ఆ మహిళకు దగ్గరయ్యాడు. అంతే కాకుండా తాను కొంత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నానని, తనకు ఆర్థిక సాయం చేస్తే వివాహం చేసుకున్న తరువాత తీసుకున్న డబ్బులు తిరిగి ఇస్తానన్నాడు. ఇది నమ్మిన ఆ మహిళ ఏప్రిల్ 30, 2023న మొదటిసారిగా రూ.2లక్షలను రాజేశ్‌కు పంపించింది. అనంతరం తాను వ్యక్తిగతంగా కలుస్తానంటూ ప్రకాశ్‌నగర్‌లోని స్టార్ బకెట్ రెస్టారెంట్‌లో ఆ మహిళను కలిసి మరింత నమ్మకం కుదిరించాడు. ఈ క్రమంలో సదరు మహిళను తరచూ ఆర్థిక సమస్యల పేరుతో డబ్బులు అడగడం మొదలు పెట్టాడు. నిందితుడిని నమ్మిన బాధితురాలు తన సొంత డబ్బుతోపాటు బయట అప్పులు చేసి, బంగారం కుదువబెట్టి మరీ సుమారు రూ.70లక్షల వరకు ముట్టజెప్పింది. డబ్బులు తీసుకున్న నిందితుడు తన విశ్వరూపం చూపించడం మొదలుపెట్టాడు. పెండ్లి విషయం అడిగితే బూతులు తిట్టడం, బెదిరించడం వంటి చర్యలకు పాల్పడి వివాహం చేసుకోనని తేల్చి చెప్పాడు. దీంతో తన వద్ద నుంచి తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వాలని బాధితురాలు రాజేశ్‌ను కోరింది. పెండ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేయడమే కాకుండా తీసుకున్న డబ్బులు ఇవ్వకపోవడంతో బాధితురాలు సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు శనివారం రాజేశ్‌ను అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

రాజేష్

గాగిళ్లాపూర్‌లో రూ.6లక్షలు పట్టివేత

దుండిగల్, మార్చి 23 : కారులో తరలిస్తున్న రూ.6లక్షల నగదును అధికారులు పట్టుకుని సీజ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తనిఖీలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గాగిళ్లాపూర్ చెక్‌పోస్ట్ వద్ద శనివారం తనిఖీలు నిర్వహించగా.. కారులో రూ.6లక్షల నగదు ఉన్నట్లు ఎన్నికల ప్రత్యేక అధికారులు గుర్తించి సీజ్ చేశారు. ఈ నగదును సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలకు చెందిన ఓ వ్యక్తి తరలిస్తున్నట్లు తేలింది. నగదుకు సంబంధించిన సరైన ఆధారాలను చూపించకపోవడంతో ఆ మొత్తాన్ని జిల్లా ఎన్నికల అధికారికి పంపించారు. అయితే భూమి రిజిస్ట్రేషన్ కోసం ఆ డబ్బును తీసుకెళ్తున్నామని పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

బస్టాప్‌లోకి దూసుకొచ్చిన లారీ

ఒకరు మృతి, మరో ఇద్దరికి గాయాలు

శంషాబాద్ రూరల్, మార్చి 23 : బస్టాప్‌లో బస్సుల కోసం నిలబడిన ప్రయాణికులపైకి ఓ లారీ దూసుకువచ్చింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా.. మరో ఇద్దరికి తీవ్రగాయాలైన సంఘటన శనివారం శంషాబాద్‌రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్– బెంగళూరు జాతీయ రహదారిలో మండలంలోని పెద్దషాపూర్ గ్రామం వద్ద బస్టాప్‌లో బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులపైకి శంషాబాద్ వైపు నుంచి షాద్‌నగర్‌కు వేగంగా వెళ్తున్న లారీ ఆటోను ఢీకొని ఆ తర్వాత బస్టాప్‌లోకి దూసుకొచ్చింది. ఈ ప్రమాదంలో మండలంలోని జూకల్‌కు చెందిన కళ్లెం బాల్‌రెడ్డి(52) అనే రైతు మృతి చెందాడు. అదేవిధంగా కొత్తూరు మండల కేంద్రానికి చెందిన మాధవి(32)కి రెండు కాళ్లు విరగగా, ఘాన్సిమియాగూడకు చెందిన పద్మమ్మ(58) పింఛన్ కోసం పెద్దషాపూర్ పోస్టాఫీస్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదంలో తలకు తీవ్రంగా గాయమైంది. బాల్‌రెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని ఉస్మానియా దవాఖానకు తరలించారు. గాయపడిన ఇద్దరిని శంషాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328107

భూగర్భ జల పరిశోధన

★రెడియానిక్ స్కానర్ ద్వారా శాస్త్రీయంగా పరీక్షించి, నమ్మకంగా బోర్ పాయింట్ చూపబడును. G.విఠల్ రెడ్డి, హైదరాబాద్. సంప్ర: 9490079964, 8179113038. NT-313080

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-319960

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319766

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319987

FINANCIAL SERVICES

★We Provide Home Loans for Salaried / IT Returns Holders / Without IT / Cibil Issues. For the Purchase of House / Flat / Plot Construction / Mortgage / Take over & Topup Loans from Reputed Fin. Institutions. Shivnarayan. HLA. Ph: 8985646359. NT-311814

★With / Without Income Proof & Building Permission Plan. Plot / House Purchase / Constn. / Mortgage / Takeover & Topup / NRI / Existing Industry with Latest 1 Yr. Registered Documents & without Old Link Documents can be processed. Ultimate Finsers. Ph: 9246578746. NT-313899

★Without I.T. Returns, Cash Sal, Cibil issues, Latest Registration Documents provide Home & Mortgage, Car Loans from Banks $ NBFC. Ph: 9618515325 / 9989685880. NT-319958

SERVICES

★మీరు కోర్టు కేసులతో బాధ పడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? మీ కేసులు మీరే వాదించుకోండి. మేము మీకు న్యాయ సలహాలు ఇస్తాము. GLS, L.B.Nagar, Hyd. 7893011777. NT-311873-All

TOURS & TRAVELS

★18/05 - 8 జ్యోతిర్లింగాలు, 4 ధామములు, సముద్రంలో జువలింగాలు 13 రో॥, 22 యా॥; ★08/06 - రామేశ్వరం, అరుణాచలం 22 యా॥, 10 రో॥; ★26/06 - ఢిల్లీ, హరిద్వార్, బద్రీ, కేదార్ 14 రో॥; ★07/09 - కాశీ, గేహాల్, ముక్తినాథ్; ★25/01/2025 - గిరిజాదేవి, వైద్యనాథ్, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య. మీకు కావలసిన యాత్రలకు సంప్ర॥ భాస్కరరావు, 9848486847. NT-319796

MEANS OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311865

FOR SALE

★వాడిన ప్లాస్టిక్ (Plastic), వాడిన కలప (Wood), పాత ఇనుము మా వద్ద కలదు, అమ్మబడును. కొనదలచిన వారు సంప్రదించగలరు. Contact: 9676064086. NT-1767

LEASE

★G+3 (8000 Sft.) Commercial Building for Lease for Colleges and Coaching Centers (Existing College Running), Nagarjuna Nagar, Kamma Sangham Road, Ameerpet-73. Contact: 9866079219. NT-319780

PLOT FOR SALE

★రేట్లు చాలా వేగంగా పెరుగుతున్న ఆదిభట్ల TCSకు అతి దగ్గరలో 500 గజాలు అమ్మకానికి కలదు. హాస్టల్ బిల్డింగ్ కట్టడానికి అనుకూలమైన ప్లాట్. గజం కేవలం 50,000/- మాత్రమే. Ph: 8919577389. NT-311972

★హైదరాబాద్‌కు అతి చేరువలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న NH-65, విజయవాడ హైవేకి ఆనుకొని 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ మెగా వెంచర్, ఆల్ డెవలప్‌మెంట్స్, Ready to Construction, Bank Loan Available. Ph: 9059616468, L.B.Nagar to 35 Km. only Site. NT-327981

★Gandipet: 900 Sq.yds. Commercial Plot for Sale. West Facing, 30 Ft. Rd., 130 Ft. Road Facing, Clear Property. 9885271600 / 9182559677. NT-319790

★L.B.Nagar, Chitra Layout, HUDA, Gated Community, 620 Sq.yds. Plot, 80 Ft. Road, Clear Property. 9885271600 / 9182559677. NT-319791

★గజం కేవలం 2,500/- మాత్రమే. రామోజీ ఫిలింసిటీ, ఇండస్ట్రియల్ పార్క్ దగ్గరలో అన్ని డెవలప్‌మెంట్లతో ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 8919577389. NT-311968

★యాప్రాల్ బాలాజీ నగర్‌లో తూర్పు ఫేసింగ్, 150 చ॥గ॥ల స్థలం మరియు అందలి నిర్మించిన 2 Asbestors రూములతోసహా అమ్మకం. డైరెక్ట్: 9949954009. NT-311812

★Shamirpet, Medchal Dist., 194 Sq.Yards Plot for Sale: Akshita Inspiring Edge, Plot No. 44, HMDA fully Developed Layout. Ph: 9703544199. NT-327976

★GBR గ్రూప్ వారి ఇబ్రహీంపట్నం టౌన్ 100 Ft. రోడ్ ఫేసింగ్, HMDA, RERA అప్రూవల్ కలిగిన విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. BDL, NSG, Cluster Park, BEL కంపెనీల దగ్గరలో All developmentsతో Bank Loan కలదు. Cell: 7075596445. NT-327979

★కల్వకుర్తి మెయిన్ రోడ్‌లో DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ఓపెన్ ప్లాట్లు, Indp. ఇండ్లు, 1BHK, 2BHK హౌసెస్, Bank లోన్, స్పాట్ Registration. Ph: 7095344396. NT-319999

★మామిడి, జామ తోటల వెంచర్ అతి తక్కువ ధరలో... మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు 1 లక్షకే 1 గుంట భూమి. NIMZ ప్రాజెక్టు అతి దగ్గరలో... Cont: 8500664291-ఉష్మీ. NT-328105

★బీబీనగర్ to అనంతారం, కీసర & ECIL 100 ఫీట్ రోడ్‌కు LRSతో రెసిడెన్షియల్ ప్లాట్లు నియర్ AIIMS & RRR గ॥కే॥ 4,000/- మాత్రమే. స్పా॥రి॥: 9032677876. NT-320389

★5th ఏప్రిల్ న్యూ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే, నార్కెట్‌పల్లి దగ్గర 4 లైన్ల రోడ్ ప్రక్కన ఆహ్లాదకరమైన వాతావరణం నందు కాంపౌండ్ వాల్, స్విమ్మింగ్ పూల్, క్లబ్‌హౌస్ సౌకర్యంతోపాటు ఎర్రచందనం & 40 రకాల పండ్లమొక్కలతో 10 గుంటల ప్లాట్లు కలవు. గజం: 2,199/- మాత్రమే. సంప్ర: 9666695886. NT-327973

★వరంగల్ హైవే కేవలం 6 లక్షలకే 121 చ॥గ॥లు & చిన్న కందుకూరు DTCP వెంచర్‌లో 8,999/- @ ఆలేరు మంతానపల్లి (V) & బోనగిరి HMDA 12,999/- Sq.yd. సంప్ర: 9652804848. NT-311969

యాదాద్రి To భద్రాచలం హైవే

★వరంగల్ హైవే భువనగిరి మండల్ HMDA లిమిట్స్‌లో గ॥కే॥ 4,499/- నియర్ 100 Ft. బస్ రోడ్, 16 మలబార్ మొక్కలతో, 24/7 సెక్యూరిటీ కాంపౌండ్‌వాల్, 5 గ్రా॥ Gold ఫ్రీ. లి॥ ఆఫర్: 7989909529. NT-320387

లాంచింగ్ ఆఫర్

★బెంగుళూరు హైవే DTCP అప్రూవ్డ్ కేవలం: రూ. 9,999/-, వరంగల్ హైవే: రూ. 5,500/- & ఫాంప్లాట్లు: రూ. 2,500/-. మీ పిల్లల బంగారు భవిష్యత్తుకై సంప్ర: 9666703666. NT-320384

PLOT FOR BUY/SALE

★పెద్దఅంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్టు, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేర, సింగరేణి కాలనీలో ప్లాట్లు కొనబడును/అమ్మబడును. No Brokers. 9553973999/6303049720. NT-311971

HMDA & RERA PLOTS

★3-5 సంవత్సరాలలో Future City బీబీనగర్‌లో 200 ఎ॥ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456. NT-320386

LAND REQUIRED

★వ్యవసాయ భూమి కౌలుకి 5 to 6 సం॥లకి కావలెను. బొమ్మల రామారం చుట్టుప్రక్కల 10 కి.మీ. 7731856840. NT-311874

FLAT FOR SALE

★2BHK 680 Sft. West Face, 25 years Old Flat for Sale Rs. 45 Lacks at Gangotri Apts., DSNR. Contact: 9393183339. NT-311877

★Wanted Marketing Associates & Teams only Commission bases Mumbai Highway Projects DTCP RERA approved resorts Plots Kamkole Lemon Tree Resort, KPHB, Kukatpally Flats. Dundigal ORR Luxury Villas, 2BHK, 3BHK Flats 66 Lakhs. Interest Persons Call: 9059163247. NT-327857

★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-327956

★Flat for Sale 3BHK West Facing, 1400 Sft. Luxury Flat, Very Prime Location, 5th Floor, Fully Furnished, 24 hrs. Water, Lift, Car Parking @ Karmanghat. Ph: 7989431204. NT-328303

★Luxury 2BHK Flats upto 1000 Sft. all Amenities. Sri Balaji Nilayam, Near Srikara Hospital, Peerzadiguda. 9848011755 / 9912211755. NT-319480

★Saleem Nagar Deluxe Furnished Flat for Sale in 1st Floor also 2 Deluxe Flats in Fifth Floor. Cont: 9247531835. NT-319481

HOUSE FOR SALE

★Shivanandapuri Colony, Nagaram, ECIL, G+1 2BHK, +2BHK W/F. 150 yds., 2500 Sft. 1.20 Cr. N/S 175 yds., 2800 Sft. 1.40 Cr. 100%V, Ready to Occ. Ph: 9394837211, 9676621311. NT-599

★Kuntloor, GVR Colony, Beside Central Nursery, N/F, 2BHK Inde House Sale, All Amenities, 30 Feet Road, 100% Vastu, 70 Lakhs Negot: 8688813460. NT-311809

RENTAL COMMERCIAL

★Lease/Rent Commercial Space 248 Sq.ft. Shutter. Office/Shop, 7,500/- per month at Maruthi Nagar, Kothapet, Satyanagar Bus Stop. Ph: 9866162435. NT-328304

WANTED

jobs Apply Now!

★Sales and Marketing for Branded Refractory Products. Qualification: Ceramic Engineering. Experience: Min. 2 years. Location: Hyderabad. Contact: 8667441404 / 9790007121. Mail id: babu@sriappenterprises.com NT-311640

★అర్జెంటుగా (తెలుగు) మాట్లాడే టె॥కాలర్; డే॥ఎంట్రీ; సె॥గార్ల్స్ M/F స్టాఫ్ కావలెను (No Targets), స్పాట్ జాయినింగ్ (All Areas). 6309433980 / 7396900132. NT-327972

★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5. NT-327958-All

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319751

CHANGE OF NAME

★I, MASANI SATYANNA, S/o. Masani Balaiah, R/o. H.No. 2-2-647/235/A/5, CE Colony, Bagh Amberpet, Hyderabad. I have Changed My present Name MASANI SATYANNA as MASANI SATISH REDDY. I henceforth be known as MASANI SATISH REDDY (New Name), S/o. Masani Balaiah. NT-328443

★I, BONGONI LAXMAN GOUD, S/o. Bongoni Bhoomaiah, R/o. H.No. 9-6-154/4, Road No. 8, Yadhagiri Nagar, Saroor Nagar, Karmanghat, PO: Vaishali Nagar, Dist.: RR, TS-079. In My Passport, My Name was mentioned as BONGINI LAXMAN GOUD, S/o. Bhoomaiah Bongini, Mother Name PADMA BONGINI, which is wrong. I here with state that in future I wish to continue My Name as BONGONI LAXMAN GOUD, Father Name BONGONI BHOOMAIAH and Mother Name BONGONI PADMA. NT-328108

★I, HUSSAIN KHAN, S/o. Sardar Khan, R/o. Flat No. 103, Balaji Nivas Apts., Balaji Hills, Boduppal, Medchal-Malkajgiri Dist. My Wife Name Changed ASIYA TABBASUM to ASIYA TABASSUM. NT-328108

★I, MUDDAGOUNI VAISHNAVI, W/o. Gurram Vamshi Krishna, R/o. 8-3-230/F/11, Venkatagiri, Yousufguda, Hyderabad, T.S. After Marriage Changed My Name as GURRAM VAISHNAVI for all purpose. NT-311876

LOST

★I, GUNDABOINA SRINIVAS, R/o. H.No. 11-4-325, Chilkalguda, Secbad-500 061, Telangana State have Lost My Original Passport bearing No. T8350022, while traveling from My Residence to Karkhana. If anybody found, please return the same to the above Address or Call: 9959135222. NT-96962

★I, CHEEKATI KUMARA SWAMY, S/o. Cheekati Mallaiah, R/o. H.No. 3-178/11/29/A/1, Plot No. 517, Nandi Hills, Road No. 9, Meerpet, Balapur, Rangareddy Dist., Telangana State-500 097. I have appeared SSC in the Month of March 1995 with Roll No. 0539993 at Arunodaya Gurukula Vidyalayam, Huzurabad Mandal, Karimnagar Dist., T.S-505 468. I Lost My SSC Memo at Chaitanyapuri Bus Stop, Rangareddy. If found, pls. Contact me: 7989195861. NT-311970

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ ప్రతికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

Cell: 9848077857

సికింద్రాబాద్ : 9182777202 | మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125 | ఆదిభట్ల, మేడిపల్లి : 9182777126 | ఉప్పల్, తార్నాక : 9182777806 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | దిల్‌సుఖ్‌నగర్ : 9182777805 | B.N.రెడ్డి నగర్, మంతోఘర్ : 9182777204 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

స్కైకేఫ్‌పై ఎస్‌వోటీ పోలీసుల దాడి

హుక్కా నిర్వాహకులు, నిందితుల అరెస్టు

శేరిలింగంపల్లి, మార్చి 23: హుక్కా నిర్వహిస్తున్న ఓ కేఫ్‌పై ఎస్‌వోటీ పోలీసులు దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన ప్రకారం.. గచ్చిబౌలిలోని స్కైకేఫ్‌లో హుక్కా నిర్వహిస్తున్నారన్న విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు ఎస్‌వోటీ పోలీసులు ఆ కేఫ్‌పై దాడి చేశారు. ఈ దాడిలో ఎస్‌వోటీ పోలీసులు ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారిని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. వారి నుంచి 9 హుక్కా పాట్స్, 6 హుక్కా ఫ్లేవర్స్, 18 హుక్కా పైపులు, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. స్కై కేఫ్ యజమాని అబ్దుల్ ఫరీద్ పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు.

మేనేజర్ సయ్యద్ నదీమ్ సాహెర్(34), ఎండీ ఖలేద్(30), అబ్దుల్ వహీద్(30), ఎండీ నజీబ్ (29), ఎండీ మహబూబ్ అలీ(28), అమీన్ సిద్దికీ(27), ఎండీ సల్మాన్(26)లను అదుపులోకి తీసుకుని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

నియోజకవర్గానికో నోడల్ అధికారిగా ఏసీపీ

సిటీబ్యూరో, మార్చి 23 (నమస్తే తెలంగాణ): ఎంపీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పోలీసులు సిద్ధంగా ఉండాలని, బహిరంగ సమావేశాలు, ర్యాలీలకు అనుమతులను క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే జారీ చేయాలని రాచకొండ పోలీసు కమిషనర్ తరుణ్‌జోషి అధికారులు, సిబ్బందికి సూచించారు. ఎన్నికల నేపథ్యంలో శనివారం కమిషనరేట్‌లో పోలీసు అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో సీపీ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఏసీపీ నోడల్ అధికారిగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల నిబంధనల విషయంలో అధికారులు, సిబ్బంది కచ్చితంగా పాటించాలన్నారు. డబ్బు, మద్యం రవాణా జరగకుండా పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో పలువురు పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

యువకుడి హత్య కేసులో నలుగురు రిమాండ్

చాంద్రాయణగుట్ట, మార్చి 23 : ఓ యువకుడి హత్య కేసులో నలుగురు నిందితులను బహదూర్‌పురా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. శనివారం పురానీహవేలి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సౌత్‌జోన్ డీసీపీ సాయిచైతన్య, అదనపు డీసీపీ షేక్ జహంగీర్ వివరాలు వెల్లడించారు. కిషన్‌బాగ్ ప్రాంతానికి చెందిన సయ్యద్ ఇమ్రాన్(30), సయ్యద్ సయీద్(35), సయ్యద్ సమీర్ (23) ముగ్గురు సోదరులు. వీరికి బాలిక(17) సోదరి ఉన్నది. ఆ బాలిక కిషన్‌బాగ్ ప్రాంతానికి చెందిన వివాహితుడైన మహ్మద్ షర్పో(27)తో కొన్నేండ్లుగా సన్నిహితంగా ఉంటున్నది. దీంతో బాలికతో పరిచయం మానుకోవాలని ఆమె అన్నదమ్ములు మహ్మద్ షర్పోను మందలించారు. అయినప్పటికీ షర్పో మాట వినకపోవడంతో ముగ్గురు అన్నదమ్ముళ